# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం.13/2024 తేది. 23-12-2024

క్రిస్మస్ - నూతన సంవత్సర - సంక్రాంతి పండుగ శుభాకాంక్షలతో

డియర్ కామ్రేడ్స్,

తేది. 17-12-2024 రోజున అనగా 1½ సంవత్సరముల తర్వాత సర్కిల్ కౌన్సిల్ సమావేశములు శ్రీ జి. రత్నకుమార్ సి.జి.ఎం.టి. గారి అధ్యక్షతన నిర్వహించబడినవి. దానిలో చర్చించిన విషయాలు క్లుప్తంగా వివరిస్తున్నాను. బి.ఎస్.ఎన్.ఎల్. కనెక్టవిటీ, సి.ఎస్.సి.ల ఫంక్షనింగ్, డి.ఎస్.ఎ.ల పనితీరు, ఎఫ్.టి.టి.ఎస్. ఇచ్చుట గురించి సుదీర్ఘంగా చర్చించనైనది. ముఖ్యంగా హైదరాబాద్ జిల్లాలో సమస్యలు పరిష్కరించకపోవడానికి గల కారణాలపై కూడా చాలా చర్చ జరిగింది. హెచ్.టి.డి.లో అడ్మిన్ వింగ్ మరియు అకౌంట్స్ వింగ్‌ల మధ్య సఖ్యత లేని కారణంగా సమస్యలు పరిష్కరించబడుట లేదని స్పష్టమైనది. దానిపై తగు చర్యలు తీసుకుంటానని సి.జి.ఎం.టి. గారు స్వయంగా తెలియజేశారు. గ్రూప్ సి.డి. వారికి ఇచ్చే సోప్, టవల్, గ్లాస్, పెన్ను గురించి చర్చించడము జరిగినది. జిల్లాలలో నున్న వెల్ఫేర్ ఫండ్ గురించి కూడా చర్చించడమైనది. సర్వీస్ బుక్‌ల వెరిఫికేషన్‌ను తొందరలో పూర్తి చేయాలని నిర్ణయించారు. పెండింగులో వున్న ఇ.పి.ఎఫ్. కేసులు పరిష్కరిస్తామని తెలియజేసారు. అదే విధంగా ఇండోర్ మెడికల్ బిల్స్ సర్కిల్ ఆఫీసుకు వచ్చినవి పరిష్కారమైనవని తెలియజేశారు. కానీ జిల్లాలలో ఇంకా కొన్ని పెండింగ్‌లో వున్నాయని తెలియజేశారు. రాష్ట్రంలో 130 సి.ఎస్.సి.లు వున్నాయని స్టాఫ్ ఉన్నచోట వారిచే పనిచేయిస్తామని లేని చోట బయటి వారికి ఇస్తామని తెలియజేశారు. డాట్‌లో టి.ఎస్.ఎం.లుగా వుండి బి.ఎస్.ఎన్.ఎల్.లో అపాయింట్ అయిన వారి ఎన్.ఇ.పి.పి. గురించిన వివరాలు తొందరలో కార్పోరేట్ ఆఫీసుకు పంపించుట జరుగునని తెలిపారు. బి.ఎ./ ఒ.ఎ లెవల్స్‌లో కౌన్సిల్ మీటింగులు జరిగాయని తెలియజేస్తూ. కార్పోరేట్ ఆఫీసు ఉత్తర్వుల ప్రకారము చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ముఖ్యంగా అన్ని జిల్లాలలో వెల్ఫేర్ బోర్డు మీటింగులు పెట్టి గిఫ్ట్‌ల గురించి ఆయా బోర్డుల నిర్ణయానుసారముగా చేస్తామని మరియు మిగిలియున్న ఫండ్ వివరాలు తెలియజేస్తామన్నారు.

2. తేది. 19-12-2024న శ్రీ సౌరభ త్యాగి పి.జి.ఎం. గారి అధ్యక్షతన 3వ వేతన సంఘ సమావేశము జరిగినది. దీనిలో 2018 సం॥లో నిర్ణయించిన స్కేల్స్, ఫిట్‌మెంట్‌పై తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి చర్యలు తీసుకోవాలని స్టాఫ్ సైడ్ వారు ఎంత పట్టుపట్టినా అది వీలుకాదని చైర్మన్ గారు కరాఖండిగా చెప్పారు. కానీ 5% ఫిట్‌మెంట్‌తో స్టాగ్నేషనులు లేకుండా స్కేల్స్ తయారు చేసి తేది. 30-12-2024 లోగా తెలియజేయాలని చైర్మన్ గారు తెలియజేశారు. అదే విధంగా మేనేజ్‌మెంట్ వారు కూడా తయారు చేయాలని సూచించారు. ఇరు వర్గాల నుండి ప్రపోజల్స్ వచ్చిన తరువాత వాటిని పరిశీలించి, తదుపరి సమావేశము ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇది మంచి పరిణామమే ఇది నిర్ణీత సమయంలో జరిగితే వేజ్ అగ్రిమెంట్ కావడానికి మార్గము సుగమము అవుతుంది. కానీ విచిత్రంగా ఆ మరునాడే సెకండ్ వి.ఆర్.ఎస్.పై చాలా వార్తలు సోషల్ మీడియాలో వచ్చినవి, దానిపై రకరకాల వదంతులు వ్యాపించినవి. సభ్యులకు సమాధానము చెప్పుట కష్టముగా వున్నది. ఒకటి మాత్రం వాస్తవము. ఇంత వరకు మేనేజ్‌మెంట్‌లోని బాధ్యత కలిగిన అధికారులు ఏ ఒక్కరు కూడా దీనిని ధృవీకరించలేదు. ఈ సమస్యపై ఇది వరకు కూడా తేదీలతో సహా తెలియజేశారు. వాస్తవాలు యూనియన్ నాయకులు చెప్పుట లేదని ప్రచారములో వున్నది. మన రాష్ట్రములో తేది. 19-12-2024న జరిగిన సర్కిల్ కౌన్సిల్ సమావేశములో సి.జి.ఎం.టి.గారు స్వయంగా

ఇలా చెప్పారు. **"సెకండ్ వి.ఆర్.ఎస్.లేదు కానీ సి.ఆర్.ఎస్. వచ్చే సూచనలు వున్నాయని తెలిపారు"** ఏది ఏమైనా సెకండ్ వి.ఆర్.ఎస్. రావాలంటే ఫండ్స్ కావాలి. ఒకవేళ కేంద్ర ప్రభుత్వము వి.ఆర్.ఎస్. పై ఏదైనా ప్యాకేజీలు ఇస్తేనే వి.ఆర్.ఎస్. రావడానికి అవకాశాలున్నాయి. కానీ బి.ఎస్.ఎన్.ఎల్. స్వయంగా వి.ఆర్.ఎస్. ఇచ్చే పరిస్థితిలో లేదు. గ్రహించాలని విజ్ఞప్తి. గాలివార్తలకు సోషల్ మీడియాలో ప్రచారం చూసి అధైర్యపడితే ఎవరేం చేయలేరు?

3. గత నెలలో బి.ఎస్.ఎన్.ఎల్. /ఎం.టి.ఎన్.ఎల్. మెర్జర్‌పై డైరెక్టర్ (హెచ్.ఆర్.)గారు ఒక సమావేశం పెట్టారు. గుర్తింపు కలిగిన యూనియన్లు అసోసియేషన్లతో చర్చించినప్పుడు ఎం.టి.ఎన్.ఎల్. స్టాఫ్‌ను తేవడం లేదు కానీ వారి సర్వీసులను బి.ఎస్.ఎన్.ఎల్. (ఢిల్లీ, ముంబాయి) మేయింటేన్ చేస్తుందని చెప్పారు. స్టాఫ్ విషయానికి వస్తే ఎగ్జిక్యూటీవ్ అసోసియేషన్లు దానిని వ్యతిరేకించాయి. దానికి డైరెక్టర్ (హెచ్.ఆర్) గారు అన్ని వివరాలు సేకరించి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పిన 15 రోజులలో ఎం.టి.ఎన్.ఎల్. / బి.ఎస్.ఎన్.ఎల్. మెర్జర్‌పై ఏక పక్షంగా ఎం.ఒ.యు. బయటకు వచ్చింది. దీనిని బట్టి మనం అర్థం చేసుకోవాలి. వి.ఆర్.ఎస్. తర్వాత మన బలంతగ్గింది వాస్తవం. దానిని అధనుగా చూసుకొని అటు ప్రభుత్వం, ఇటు బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ వ్యవరిస్తున్నదని తేటతెల్లమైంది. మరియు **కేంద్ర ప్రభుద్వము, బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ లోలోపల సెకండ్ వి.ఆర్.ఎస్. గురించి చర్చిస్తుందని సూచనలు కనబడుతున్నాయి. కావున దానిని వ్యతిరేకించడానికి యూనియన్, అసోసియేషన్ల సమావేశాలు జరపాలని కేంద్రయూనియన్‌ను కోరినాము.**

4. **<u>కరపత్రాలు పంచే నాయకులకు మరియు వాట్సాప్ గ్రూపులను నడిపే మిత్రులకు విజ్ఞప్తి:-</u>**

వేజ్ రివిజన్‌పై ఇప్పటి వరకు జరిగింది. అందరికి తెలుసు. వేతన సవరణ చర్చలు జరుగుచున్నప్పుడు ఇది వరకు **డి.ఒ.టి. సెక్రటరీ గారు 5% ఫిట్‌మెంట్ ఇస్తామన్నది వాస్తవము కాదా? కానీ అదే రోజు అప్పుడున్న సి.ఎం.డి. గారు డాట్ సెక్రటరీ గారి దగ్గరికి సాయంత్రము వెళ్ళి 5% ఇస్తే నా దగ్గర (బి.ఎస్.ఎన్.ఎల్) డబ్బులు లేవు. ఒక వేళ కేంద్ర ప్రభుత్వము డబ్బులు ఇస్తే 5% ఇస్తామన్నది వాస్తవము కాదా? ఆ తరువాత డాట్ సెక్రటరీ గారు 5% ఇవ్వడానికి తన అశక్తతను ఆ మరునాడే కేంద్ర నాయకులకు చెప్పింది వాస్తవం కాదా? ఈ విషయాలనే ఎన్.ఎఫ్.టి.ఇ. చెప్పింది. కానీ మీరన్నట్టుగా ఎన్.ఎఫ్.టి.ఇ. ఎవ్వరికి వ్యతిరేకంగా ప్రచారం చేయలేదు. ఒక వేళ బాధ్యత లేనివారు అనియుంటే ఎవరేం చేస్తారు?** ఒకటి మాత్రం వాస్తవము. చర్చలు జరిగే రోజు ముందే అలవెన్స్‌ల గురించి ఎవరు ఉత్తరాలు వ్రాస్తున్నారు? అలవెన్స్‌లను పరిష్కారించాల్సిన బాధ్యత సి.ఎం.డి. గారిది. కావున ముందు వేజ్ రివిజన్ కానిద్దాం. తరువాత అన్ని అలవెన్స్‌ల గురించి సి.ఎం.డి. గారితో మాట్లాడి పరిష్కరించుకోవచ్చు. దీనిని అనుసరించి గందర గోళ పరిస్థితి ఎవరు సృష్టిస్తున్నారు? అందరికీ తెలుసు. **వేజ్ రివిజన్ జరగాలంటే ఎన్.ఎఫ్.టి.ఇ. / బి.ఎస్.ఎన్.ఎల్.యు.ల బాధ్యత అది విస్మరించరాదు.** ఎందుకంటే ఇ రెండే గుర్తింపు కలిగిన యూనియన్లు బి.ఎస్.ఎన్.ఎల్.లో వున్నాయి. కావున ఈ పరిస్థితులలో వాస్తవాలు చెప్పాలని విజ్ఞప్తి. గొప్పలు చెప్పడం కాదు. పనిచేసి చూపిద్దాం. **ఒకరిమీద ఒకరు నిందలు వేసుకుంటూ పోతుంటే, వేజ్ రివిజన్ రావడం కష్టమని నా అభిప్రాయము. మనలను నమ్మిన కార్మికులు ఛీ కొడుతారు గుర్తించాలి.**

5. కా॥ ఒ.పి. గుప్తాగారి 12వ వర్థంతి తేది. 06-01-2025న వున్నది. కావున సమావేశాలు నిర్వహించి వారికి ఘన నివాళులు అర్పించాలని విజ్ఞప్తి.

భవదీయుడు

ఎ.రాజమౌళి

**(ఎ. రాజమౌళి)**
సర్కిల్ కార్యదర్శి

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.**